అంగన్వాడీ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

సిపిఐ నాయకులు చాపర వేణుగోపాల్

విశాలాంధ్ర-పలాస : తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గత 9 రోజులుగా దీక్షలు చేపడుతున్న అంగన్వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పలాస నియోజకవర్గ సిపిఐ నాయకులు చాపర వేణుగోపాల్ అన్నారు. గురువారం కాశీబుగ్గ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేస్తున్న దీక్ష శిబిరంను సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కారించడంలో పాలకులు మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారని, ఇది తగదని అన్నారు. ఒక పక్క అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే మరో పక్క అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగలగొట్టడం, వైసీపీ ప్రభుత్వం నిరంకుశతత్వానికి అర్థం పడుతుందని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీసం వేతనం, గ్రాట్యూటీ, ఉద్యోగ విరమణ అనంతరం భరోసాతో కూడిన పింఛను లాంటి డిమాండ్లను వారికి కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ సంఘం నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో ఈ పోరాటం మరింత తీవ్ర రూపం దాల్చుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నాయకులు గౌరు మాధవరావు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న జగన్మోహన్‌రెడ్డి

వైసీపీ జిల్లా అధ్యక్షులు కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట : రాష్ట్ర ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డి, చిరకాలం సంపూర్ణమైన ఆరోగ్యంతో వుండాలని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం 51వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను స్థానిక వైసిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన పుట్టినరోజు కేకును కట్ చేసారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు పంపిణీ చేసి, రాజకీయాలకతీతంగా రాష్ట్ర ప్రజానీకానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి అంకితమైన జగన్మోహన్‌రెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్, కరిమి రాజేశ్వరరావు, పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య, ఎంపిపి, ఆరంగి మురళీధర్, పిఏసియస్ అధ్యక్షులు, పొన్నాన దాలినాయుడు, మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైసిపి నాయకులు, చింతు రామారావు, కెసిహెచ్‌బి.గుప్తా, పాగోటి రాజారావు, సురంగి నర్సింగరావు, రాజాపు అప్పన్న, పుట్టా ఆదిలక్ష్మి, పాట్నూరు సాయిప్రసాద్, సవర శైలజ, వైశ్యరాజు కేశవరాజు, నేతింటి రాజారావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శాంతి కారుని అడ్డుకున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

కొత్తూరులో 10వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

విశాలాంధ్ర-కొత్తూరు : దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మె పదో రోజుకు చేరుకుంది. తమ ఆందోళనలో భాగంగా గురువారం కొత్తూరు కేంద్రంలో అంగన్‌వాడీలు భిక్షాటన నిరసన కార్యక్రమం చేపట్టారు. జోలిలు పట్టుకొని షాపుల్లో భిక్షాటన చేశారు. వీరి ఆందోళనకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ మద్దతుగా నిలిచారు. ఎమ్మెల్యే శాంతిని అడ్డుకున్నారు. కొత్తూరులో వైసీపీ శ్రేణులు నిర్వహించిన సీఎం జగన్మోహన్‌రెడ్డి పుట్టిరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి తిరిగివెళుతుండగా నాలుగు రోడ్ల కూడలిలో నిరసనలో ఉన్న అంగన్‌వాడి కార్యకర్తలు, సహాయకులు ఆమె కారును అడ్డుకున్నారు. కారు దిగిన ఎమ్మెల్యే శాంతి వారు చెప్పింది విన్నారు. ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోలేదని నిలదీశారు. ప్రభుత్వ పరిశీలనలో మీ సమస్యలున్నాయని ఎమ్మెల్యే శాంతి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. సమ్మెలో ఉండగా ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాల తాళాలు పగలు గొట్టి తలుపులు తెరవడం పట్ల. కొందరు అంగన్ వాడి కార్యకర్తలు ఎమ్మెల్యే శాంతిని నిలదీశారు. మీ సమస్యను ప్రభుత్వం దృష్టి కి తీసుకు వెళతానని ఎమ్మెల్యే వారికి చెబుతూ కారు ఎక్కి వెళ్ళిపోయారు.

100 మందికి పైగా రక్తదానం

విశాలాంధ్ర-సారవకోట /జలుమూరు : సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సంద ర్భంగా గురువారం సారవకోట మండలంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు వందమందికి పైగా జగన్మోహన్‌రెడ్డి అభిమానులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేసిన యువకులను అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో సచివాలయ ఉద్యోగులు కూడా స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం విశేషం. మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ నేతృత్వంలో సారవకోట మండలం పార్టీ వైఎస్సార్ శ్రేణులు అందరూ ఈ కార్యక్రమం లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ అధికారులు యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్యను దుశ్శాలువను కప్పి జ్ఞాపికను అందజేసి అభినందించారు.

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పాగోడు సచివాలయంలో సర్పంచ్ దామ మన్మదరావు, బొమ్మాళి ప్రసాద్, ఎంపీటీసీ రావాడ చందన్, వైఎస్సార్ కార్యకర్తలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

తెలుగు వెలుగులు విశ్వవ్యాప్తం కావాలి

అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య నిమ్మ వెంకటరావు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : తెలుగు వెలుగులు విశ్వవ్యాప్తం చేసే దిశగా పెద్దఎత్తున అంతర్జాతీయ తెలుగు మహాసభలు నిర్వహిస్తున్న ఆంధ్ర సారస్వతా పరిషత్ సంకల్పం నెరవేరాలని ఈ మహాసభలను విజయవంతం చెయ్యాలని అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు పిలుపునిచ్చారు. ఆంధ్ర సారస్వతా పరిషత్ చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీరాజరాజ నరేంద్రుల పట్టాభిషేక సహస్రాబ్ది నీరాజనంగా జనవరి 5,6,7 తేదీలలో రాజమండ్రిలో నిర్వహిస్తున్న తెలుగు మహాసభల గోడ పత్రికను గురువారం ఆవిష్కరించారు. ఆంధ్ర సారస్వతా పరిషత్ రాష్ట్ర ప్రచారకార్యదర్శి లఖినాన రవికుమార్ వైస్‌ఛాన్సలర్‌కు ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ మహాసభలకు తెలుగు ప్రముఖులు, గవర్నర్లు, సినీ ప్రముఖులు, పీఠాది పతులు, రాజకీయ ప్రముఖులు, విద్యా వేత్తలు, యాభై దేశాల నుండి అతిధులు హాజరు కానున్నారని, తెలుగు భాష లో సాహితీ ప్రక్రియలపై మూడు రోజులపాటు సదస్సులు, నమోదు చేసుకున్న వారికి ఉచిత వసతి, భోజనసౌకర్యం ఉంటుందని రవికుమార్ తెలిపారు. ఇంత మహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్న ఆంధ్ర సారస్వతా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ను, చైతన్య రాజులను వీసి అభినందించారు. ఈ ఆవిష్కరణ లో తెలుగు విభాగం ఆచార్యులు డాక్టర్ కళ్ళేపల్లి ఉదయ్ కిరణ్, స్పోర్ట్స్ డీన్ డాక్టర్ రమణ మూర్తి పాల్గొన్నారు.

బొమ్మిక గూడ నిరుపేదలకు భూ పట్టా అందజేయండి... సారూ...

విశాలాంధ్ర-హిరమండలం : మండలంలోని ఆవలంగి గ్రామ పంచాయతీ లోని బొమ్మిక గూడ కు చెందిన 15 గిరిజన కుటుంబాల ప్రజలు గురువారం తహసీల్దార్ బెహరా మురళి మోహన్ కు వినతి పత్రాన్ని అందజేశాం ఈసందర్భంగా బొమ్మిక గూడ గిరిజన ప్రజలు మాట్లాడుతూ 20 సంత్సరాలు గా పోడు భూమి ని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో మందికి భూహక్కు కల్పిస్తూ భూ పట్టాలను అందజేస్తున్న ఇప్పటి వరకు ఆన్లైన్‌లో రికార్డ్‌లో మేము సాగు చేస్తున్నభూమిని పొందు పరిచలేదని సీఎం జగన్మోహన్ రెడ్డి గిరిజన కుటుంబాలు సాగు చేస్తున్నపోడు భూములకు భూహక్కులు కల్పిస్తూ భూమి పట్టాలు అందజేస్తున్నారని వినతిలో పేర్కొన్నామని విలపించారు. ఇప్పటికైనా మా యందు దయ ఉంచి మేము సాగు చేస్తున్న పోడు సాగు భూమికి భూహక్కు కల్పించి పట్టాలు అందజేయండి సారూ అని వేడుకున్నామన్నారు. పిర్యాదు అందజేసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లండ వెంకటరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చాపర వెంకట రమణ, సిపిఐ మండల కార్యదర్శి మేకల తులసి, గ్రామ ప్రజలు ఎస్ ప్రసాద్, అబ్రహం, సహారా, మౌనిక, రాజు తదితరులు పాల్గొన్నారు.

యువగళం నవశకం విజయవంతంపై ఎమ్మెల్యే అశోక్ హర్షం

విశాలాంధ్ర-కవిటి : విజయనగరం జిల్లా నెలిమర్ల నియోజకవర్గం,భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలోని భూమాత టౌన్ షిప్‌లో బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం నవశకం పాదయాత్ర ముగింపు సభ విజయవంతం చేసినందుకు నియోజకవర్గంలోని 4 మండలాలు, మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులకు, జనసేన పార్టీ నాయకులకు, జన సైనికులకు ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు బహిరంగ సభకు తారలివచ్చి విజయ వంతం చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకోండి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : కేంద్ర ప్రభుత్వ పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొర్రాయి బాలక్రిష్ణ అన్నారు. గురువారం మండలం గరుడభద్ర, నగరంపల్లి సచివాలయాల వద్ద సర్పంచ్ గూడ గిరిజ ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో పాల్గొని కేంద్ర పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 17 పథకాలను ప్రజలకు అందిస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి తిరుమలరావు, సి.హెచ్.సి వైద్యులు విజయకుమార్, ఎపిఎం జాంబవతి, హార్టికల్చర్ అధికారి జోత్స్న, హౌసింగ్ అధికారి అప్పలస్వామి, సచివాలయ కన్వీనరు దానేసు, వై.ధర్మారావు, వై.సంతోష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి మోహనరావుతో పాటు ఆరోగ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధి నైపుణ్య కోర్సుల్లో ప్రవేశాలు

విశాలాంధ్ర-పలాస : పలాస డా.వి.కణితీస్ ప్రభుత్వ ఐటిఐలో ఏర్పాటుచేసిన స్కిల్ హబ్ సెంటర్‌లో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వల్ప కాలిక కోర్సుల్లో ప్రవేశానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ పైల జవహార్ గురువారం ప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ సర్వేయరు కోర్సు ప్రారంభించామని, ఈ కోర్సుల్లో శిక్షణ పొందేందుకు పదో తరగతి లేదా అపైన ఉత్తీర్ణలైన 18 నుంచి 28 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. అసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికేట్లుతో పాటు పాసుపోటో మరియు ఆధార్ జిరాక్స్‌తో హాజరు కావాలని కోరారు. మరెన్ని వివరాలకై హబ్ కోఆర్డినేటర్ నెం.630104 6329కు సంప్రదించాలని తెలిపారు.

దొరికిన ఐదేళ్ళ చిన్నారి

విశాలాంధ్ర-మెళియాపుట్టి : మండలంలో చాపర గ్రామానికి చెందిన ఐదేళ్ళ చిన్నారి హాసినిని బుధవారం ద్వీచక్రవాహనంపై వచ్చి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు అపహరించడంతో తల్లి నాగమ్మ ఇచ్చిన ఫిర్యాదుమేరకు స్థానిక ఏఎస్ఐ నర్సింగరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఉన్న సీసీ ఫుటేజ్‌లను పరిశీలించి నిందితులుగా గుర్తించి గురువారం పాతపట్నం మండలంలోని ఏఎస్ కవిటి జంక్షన్ వద్ద పాతపట్నం ఎస్ఐ యాసిన్ పట్టుకున్నారు. ఒక్కరోజులోనే పోలీసులు కేసును చేదించినంతరం నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి, పాపను తల్లి నాగమ్మకు అప్పగించారు. ఈ నేపథ్యంలో నిందితుల వద్ద గల ద్వీచక్రవాహనాన్ని స్వాధీన పరుచుకున్నారు. ఈ కేసులోని నిందితుల్లో ఒకరు ఒడిశా రాష్ట్రంలోని కాశీనగర్ కు చెందిన చల్లా శంకరరావు కాగా, మరోకరు పాతపట్నం మండలానికి చెందిన ఎస్.కృష్ణారావుగా గుర్తించి నట్లు పోలీసులు తెలిపారు.

గ్రామ సమస్యలపై చంద్రబాబుకు వివరిస్తాం : వైబీ రాజేంద్రప్రసాద్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : రాష్ట్రంలో సర్పంచ్‌లకు నిధులు లేక అధికారాలు లేక పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం అయిపోయి అభివృద్ధి నిలిచిపోయిందని వైబీ రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం శ్రీకాకుళం రూరల్ కృష్ణప్ప పేటలో గ్రామంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కృష్ణప్పపేట గ్రామ సర్పంచ్ గొండు శంకరరావు అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యవర్గ ప్రతినిధి బృందంతో కలిసి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో సర్పంచ్‌లకు నిధులు లేక అధికారాలు లేక పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం అయిపోయి అభివృద్ధి నిలిచిపోయినందున గ్రామ సభలో పాల్గొన్న ఆ గ్రామ ప్రజలతో చర్చించి ఆ గ్రామంలో ఉండే సమస్యలు తెలుసుకొని గ్రామ వికాసపత్రంలో ఆ సమస్యలన్నింటిని రికార్డ్‌చేసి ఆ వివరాలన్నింటినీ త్వరలో జరగబోయే సర్పంచుల సదస్సుకి హాజరవుతున్నటువంటి మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబునాయుడుకి అందజేస్తామన్నారు. భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కొరకు సర్పంచుల నిధులు, విధులు, అధికారుల కొరకు వారి దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. అదే విధంగా రాష్ట్రంలోని 12,918 గ్రామ పంచాయతీ సర్పంచులు అందరూ గ్రామసభలు నిర్వహించి, గ్రామీణ ప్రజల సమస్యలు తెలుసుకుని గ్రామ వికాసపత్రాన్ని సిద్ధం చేయాలని రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు అన్నెపు రామకృష్ణనాయుడు, పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు వై వినోద్ రాజు, ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షులు చుక్క ధనుంజయ్ యాదవ్, రాష్ట్ర సర్పంచుల సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి పెన్నింటి భానోజీ రావు, రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యదర్శి భోగాది అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-హిరమండలం : రాష్ట్రంలోని ప్రతీ విద్యార్థి ఉన్నత చదువులు చదువు కొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పాత పట్నం నియోజకవర్గశాసన సభ్యురాలు రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. గురువారం హిరమండలం ప్రభుత్వఉన్నత పాఠశాలలోని 8వ తరగతి చదువు చున్న 79 మంది విద్యార్థులకు సీఎం జగన్ మోహన్ రెడ్డి అంద జేస్తున్న కంప్యూటర్ ట్యాబ్ లను ఎమ్మెల్యే శాంతి ముఖ్య అతిధిగా పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి సీఎం జగనన్న పుట్టినరోజు సందర్భంగా సీఎం చిత్ర పటానికి విద్యార్థులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రపంచ స్థాయి పోటీలకు ఎదగాలని పైసా ఖర్చు లేకుండా అన్ని వసతులు తో నాణ్యమైన ఇంగ్లిష్ విద్యను సీఎం జగనన్న అందిస్తున్నారని ఇలాంటి సీఎం జగనన్నను ఆశీర్వదించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, మండల జెసిఎస్ కన్వీనర్ అంధవరం వెంకట్ సురేష్, ఎం ఈఓ టీ షణ్ముఖ రావు, హెచ్ ఎం టి కేశవ రావు, ఎస్ ఎం సి చైర్మన్ గొర్లె కృష్ణ వేణి, ఏ ఎం సి చైర్మన్ సారిపల్లి నిరూష, బూర్లే శ్రీనివాస్, తహసీల్దార్ బి మురళి మోహన్, వై ప్రసాద్, వైస్ ఎంపీపీ చిన్నారావు, నక్క ఆనంద్, అల్లు కృష్ణారావు, సర్పంచ్ వంజరావు చిరంజీవి, వి.జ్యోతి స్వర్, వి.బాలరాజు, ఉపాధ్యాయులు, ఎస్‌ఎంసి మెంబెర్‌లు, విద్యార్థుల తల్లిదండ్రులు, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవతా విలువలపై ఐతమ్ అధ్యాపకులకు శిక్షణ

విశాలాంధ్ర-టెక్కలి : ఎఐసిటిఈ సూచనల మేరకు టెక్కలి ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఆర్థిక సహకారంతో మూడు రోజుల పాటు 'యూనివర్సల్ హ్యూమన్ వేల్యూస్ ఇంట్రడక్టరీ' అనే అంశంపై శిక్షణా తరగతులు గురువారం నుండి ప్రారంభ మయ్యాయి. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా పాల్గొన్న మహారాష్ట్ర ప్రొఫెసర్ డాక్టర్ పాటిల్ యశ్వంత్ శివ్ గౌడ్ అనంతరపురం నుండి డాక్టర్ కె.ఎస్. మహేశ్వరమ్మ, హైదరాబాదు నుండి డాక్టర్ జి. శ్రీనివాస్ గుప్త పరీశీలకులుగా హాజరయ్యా రు. ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు, సదస్సు కన్వీనర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు బిఎస్‌అండ్ హెచ్ ఒడి డాక్టర్ ఆర్.శాంతికుమార్, డాక్టర్ జి.వాసంతి, కో-ఆర్డినేటర్లు వి.గోపాలకృష్ణ, ఎస్. సాయిబాబులు జ్యోతిప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొని సదస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ వ్యక్తికీ ఆనందం కావాలని, ఆనందంగా, ప్రశాంతంగా ఉండాలంటే మానవ విలువల అత్యావస్యక మన్నారు. అధ్యాపకులు విలువల కోసం తెలుసుకొని, విద్యార్థులకు నేర్పాలన్నారు. ఇటు వంటి సదస్సులు ఎంతో ఆవస్యకమని, ప్రతీ ఒక్కరూ పూర్తికాలం వినియోగించుకోవాలన్నారు. వ్యక్తి వికాసం నుండి కుటుంబం, సమాజం, దేశం, ప్రకృతి సమతుల్యత పాటించేలా కృషి చేయుటకు ఈ సదస్సు కృషి చేస్తుందని వక్తలు అభిప్రాయ పడ్డారు. ఐతమ్ అధ్యపకులతో పాటు ఇతర కళాశాల నుండి 100 మంది పాల్గొన్నారు.

విద్యార్థినిని ఐఐఐటి డైరెక్టర్ ఆచార్య కొక్కిరాల పరామర్శ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : రాజీవ్ గాంధీ యూనివర్సిటీలో పియుసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న జాస్మిన్‌కి ఎమర్జెన్సీ అపెండిసైటిస్ ఆపరేషన్ కోసం రిమ్స్ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. మెరుగైన వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని రిమ్స్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ స్వామినాయుడుని డైరెక్టర్ ఆచార్య కొక్కిరాల వెంకట గోపాలధనబాలాజీ కోరారు. కడుపు నొప్పితో బాధపడుతున్న జాస్మిన్ అత్యవసర పరిస్థితుల్లో ఐఐఐటి రాజీవ్ గాంధీ యూనివర్సిటీ సిబ్బంది శ్రద్ధ తీసుకుని జాస్మిన్‌కి ఆపరేషన్ చేయించారు. అనంతరం రిమ్స్ సూపరింటెండెంట్ ని కలసి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని రిమ్స్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ స్వామినాయుడుని కోరారు. జాస్మిన్ తల్లిదండ్రులతో మాట్లాడి ఆందోళనకు గురి కావద్దని చెప్పారు విద్యార్థినికి పరామర్శించి వారి తల్లిదండ్రులకు ధైర్యం పలికారు. జాస్మిన్ తల్లిదండ్రులు మాట్లాడుతూ జాస్మిన్ కడుపు నొప్పి అని కళాశాలలో తెలిపిన వెంటనే కళాశాల యాజమాన్యం, వసతి గృహ సిబ్బంది వెంటనే స్పందించి జాస్మిన్ ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేయించి, వైద్యుల సూచన మేరకు అపెండిసైటిస్ ఆపరేషన్ చేయించారని తన కుమార్తె ఆరోగ్యం బాగుందన్నారు. ఆయన వెంట ఒఎస్డి సుధాకర్ బాబు, పరిపాలన అధికారి ముని రామ కృష్ణ,డీన్ మోహన్ కృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ ఆసిరినాయుడు, చీఫ్ వార్డెన్ నర్సింహులప్పుడు, డీన్ వెల్ఫేర్ రవి ఉన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది ముఖ్యమంత్రి జగన్ : మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర-పలాస : ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కు చెందుతుందని రాష్ట్ర మంత్రి అప్పలరాజు అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదిస్తూ ఆంధ్ర ప్రజల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం పార్టీ నాయకులతో కలిసి మంత్రి సిదిరి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ సీదిరి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని కులాలు, అన్ని వర్గాలు వారికి అన్నివిధాలా చేయూతనిస్తూ, విద్యా వైద్య వ్యవసాయ రంగాల్లో పెనుమార్పులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసిన ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిదని, మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూరే విధంగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదని ఆయన అన్నారు. నియోజకవర్గంలో మూడు మండలాలు, మున్సిపాలిటీలో సంబరాలుగా జన్మదిన వేడుకలు జరిపించారు. యువత ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్లా గిరిబాబు, వైస్ చైర్మన్లు బోర బుజ్జి, మీసాల సురేష్ బాబు, ఏఎంసీ చైర్మన్ పి.వి సతీష్ కుమార్,మందస మండలం పార్టీ అధ్యక్షులు అగ్గున్న సూర్యారావు, పలాస మండలం అధ్యక్షులు పైల చిట్టి, వాణిజ్య విభాగం అధ్యక్షులు బెల్లాల శ్రీనివాసరావు, మున్సిపల్ విప్ శంకర్ పాండా, యువజన నాయకులు మామిడి నర్సింహా మూర్తి,ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లా రవి కుమార్,బల్లా శ్రీనివాసరావు,కౌన్సిలర్స్, వార్డు ఇంచార్జులు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్య

విశాలాంధ్ర-కవిటి: కార్పొరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నారని వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియ సాయిరాజ్ అన్నారు.ఈ మేరకు గురువారం మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న బైజుస్ ట్యాబ్లను ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి పిరియ సాయిరాజ్ విద్యార్థులకు అందజేశారు. ఈ సంద ర్భంగా పిరియ సాయిరాజ్, నర్తు రామారావు మాట్లా డుతూ నాడు-నేడు పనుల ద్వారా పాఠశాలలకు మెరుగులు దిద్ది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్నిసౌకర్యాలు ఏర్పాటుచేసి కార్పొరేట్ విద్యకు దీటుగా విద్యను అందజేసే విధంగా వైఎస్ఆర్ ప్రభు త్వం చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాల్(లల్లు), ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, కవిటి మేజర్ పంచా యతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఇచ్ఛాపురం, కవిటి పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్ర యాదవ్, దేవరాజ్ సాహు, మండల కో-ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఏఎంసి చైర్మన్ ఎన్.బాబు రావు, ఏఎంసి వైస్‌చైర్మన్ ఎలమంచి నీలయ్య, ఆర్.బి.కె దూవ్వ కృష్ణారెడ్డి, లీగల్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి పులకల శ్రీరాములు, ఎంపీటీసీ ప్రతినిధి దుద్ది ధర్మారావు, బర్ల నాగభూషణ్, పిరియ కృష్ణారావు, ఎంపీడీవో పి.సూర్యనారాయణ, ఎంఈఓ ధనుంజయ మజ్జి, ప్రధానోపాధ్యాయులు బి.మల్లేశ్వర రావు, పిఎంసి చైర్మన్ మొగలిపూరి కృష్ణారావు, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

22వ తేదీ వచ్చినా... పించన్లు జమ కాలేదు

విశాలాంధ్ర-టెక్కలి : జిల్లా గ్రంథాలయ సంస్థలో రిటైరైన ఉద్యోగులకు ఇంతవరకు పెన్షన్లు జమ చేయకపోవడం దారుణమని జెఏసీ మాజీ కార్యదర్శి గున్న ప్రసాదరావు అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, పెన్షనర్ల పరిస్థితి నా నాటికీ దయనీయంగా మారుతున్నదని ఆయన అన్నారు. పనిచేస్తున్న వారికి జీతాలు, రిటైరై అవసాన దశలో ఉన్న పెన్షనర్లకు ఒకటోతేదీనాటికి పెన్షన్లు చెల్లించడం ప్రభుత్వ కనీసబాధ్యత అని ఆయన హితవు పలికారు. మందులకు, రోజువారీ ఖర్చులకు అప్పులు చేయవలసిన దుస్థితిలో పెన్షనర్లు ఉన్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వం తన ధోరణి మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇళ్ళపట్టాల మంజూరులో తహసీల్దార్ తీవ్ర జాప్యం

- రెవెన్యూ మంత్రి చెప్పిన పట్టించుకోని తహసీల్దార్
- విలేకర్ల సమావేశంలో ఎంపీపీ, జడ్పీటీసీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇళ్ళు నిర్మించుకొనేందు లబ్ధిదారులు ధరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో ఇంటి స్థలం ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు ఉన్నప్పటికి స్థానిక తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ పట్టించు కోకుండా తీవ్ర జాప్యం చేస్తుందని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. వీరు గురువారం తన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఇంటి స్థలం లేని నిరుపేదలు ఇంటి స్థలం కోసం గ్రామ వాలంటీర్ల ద్వారా సచివాలయంలో నమోదు చేసుకున్నప్పటికీ ఇంటి స్థలాలు మంజూరు చేసి పట్టాలు ఇవ్వటం లేదని , తద్వారా ప్రజలకు ప్రభుత్వం పై చెడ్డపేరు తీసుకువస్తున్నారన్నారు. గతంలో రెవెన్యూ మంత్రి ఓ సమావేశంలో పెద్ద బమ్మిడి పంచాయతీకి చెందిన లబ్ధిదారులకు వెంటనే ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని తహసీల్దార్‌కు ఆదేశించినా ఇప్పటి వరకు వాటిని మంజూరు చేయలేదని, తహసీల్దార్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా పని చేస్తుందని వారు తెలిపారు. ఇటీవల కొప్పలపేటలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త 2సెంట్లు ప్రభుత్వ స్థలంలో ఆవుల పాక వేసుకుంటే వాటిని తలగించారని, కోటబొమ్మాళి మేజరు పంచాయతీలో టిడిపి నాయకులు ప్రభుత్వ స్థలంను అక్రమించి రైస్‌మిల్లులు నిర్మించుకుంటే వాటిని ఎందుకు తొలగించలేదని వారు ప్రశ్నించారు. మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు చెప్పిన ఏ పని తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది చేయటం లేదని అదే టిడిపి నాయకులు ఫోన్ చేసి చెప్పినా పని వెంటనే చేస్తున్నారని, ఈవిషయం పెద్దల దృష్టికి తీసుకువెళ్లటం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందర రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు పేడాడ వెంకటరావు తదితరులు ఉన్నారు.

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-రణస్థలం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో రణస్థలం మండలం మహిళా అధ్యక్షురాలు మరియు జిల్లా జనరల్ సెక్రెటరీ. గురాన. తిరుమల మానస పాల్గొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆమె ప్రజలు తెలియజేశారు. ఈ శిబిరంలో వైసీపీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు ఉన్నారు.

వివిధ కేసుల్లో ఇద్దరు అరెస్టు, రిమాండ్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసులు చెందిన సంబంధించి ఇద్దరు వ్యక్తులను గురువారం అరెస్టు చేసి రిమాండ్కు పంపించినట్లు సంతబొమ్మాళి ఎస్సై కే మధుసూదన్ రావు తెలిపారు. కొల్లిపాడు గ్రామానికి చెందిన జీరు వెంకటరెడ్డి, కొల్లిపాడులో రోయ్యిల చెరువులు లీజుకు తీసుకుని చేస్తుండగా, గోదలం గ్రామానికి చెందిన పిట్ట పాపారావు తనను మామూలు అడుగుతూ, బెదిరించాడని జీరు వెంకటరెడ్డి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోటబొమ్మలి కోర్టుకు రిమైండర్ మొత్తం తరలించినట్లు ఎస్సై తెలిపారు. అలాగే తలపాన జోగమ్మ ఇంటిలో ఎనిమిదిన్నర తులాల బంగారం. చోరి చేసినట్లు సంతబొమ్మాళి పోలేస్టేశన్ ఇచ్చిన ఫిర్యాదుపై, జలుమురు అప్పన్నను సంతబొమ్మాళి బస్టాండ్ వద్ద అరెస్ట్ చేసి కోటబొమ్మలి కోర్టుకు రిమైండర్ నిమిత్తం తరలించినట్లు ఎస్సై తెలిపారు.

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న 15 పాఠశాలల విద్యార్థులు

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో 15 పాఠశాలల నుండి 23బృందాల విద్యార్థులు హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పైడి వేంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల నుండి ఎంజెపి, ఏపి బిసిడబ్ల్యుఆర్ స్కూల్, నరసన్నపేటకు చెందిన విద్యార్థులు, గిరి, కుషాల్, గిరీష్ ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, జెడ్‌పిహెచ్ఎస్, కంబకాయకు చెందిన విద్యార్థులు, బాలకొండల రావు, సురేష్, రాంబాబు ద్వితీయ స్థానం సంపాదించుకున్నారు. నరసన్నపేట, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, సాయిసంతోష్, హర్షవర్ధన్ రాందేవ్, రేష్మ తృతీయ స్థానం సాధించారు. ప్రైవేట్ పాఠశాలల నుండి గీతాంజలి స్కూల్, నరసన్నపేటకు చెందిన విద్యార్థులు, రుత్విక్, చైతన్య, హర్ష ప్రథమస్థానం సాధించగా, సెయింట్ క్లారెట్ స్కూల్, నరసన్నపేటకు చెందిన విద్యార్థులు, విశ్వనాథన్, మాధవి, రేణుప్రియ ద్వితీయ స్థానం సంపాదించగా, విజ్ఞాన్ విద్యానికేతన్, నరసన్నపేటకు చెందిన విద్యార్థులు, మోనాలిసా, ఛరిష్మా, జాహ్నవి తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. విజేతలకు ఎంఈవో-1, శాంతారావు, ఎంఈవో-2, దాలినాయుడు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి, గొంటి గిరిధర్, సిఐటియు నాయకులు, ఆర్.సురేష్‌బాబు, చెకుముకి పరీక్ష జిల్లా కో-కన్వీనర్, సాయిశ్రీనివాస్‌శర్మ, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, రాజేంద్రనాయుడు, లక్ష్మణరావు, రామారావు, సాయిశంకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : ప్రభుత్వ ఉన్నత పాఠశాల సంతబొమ్మాళిలో మండల

స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ జన విజ్ఞాన వేదికఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి 10 జట్లు పాల్గొన్నాయి. స్థానిక హెచ్ఎం బి.కామరాజు అధ్యక్షతన జరిగింది. వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో సంతబొమ్మాళి విద్యార్థులు నులువగా, ద్వితీయస్థానం నౌపడ విద్యార్థులు సాధించారు. విజేతలు జిల్లాస్థాయిలో జనవరి 7వ తేదీన జరుగనున్న సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు హాజరుకావాలని కామేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చిన్నవాడు, జె వి వి జిల్లా ప్రెసిడెంట్ కె కామేశ్వరరావు, మండల కన్వీనర్ అసిరి నాయుడు, మండల అధ్యక్షులు రాజ్ కుమార్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు వెంకటరావు, వెంకటరావు వెంకటరెడ్డి, శంకరరావు, ఆది కేశవరెడ్డి శ్యామలరావు, విజయలక్ష్మి, ఉషశ్రీ పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు అమ్మన్నాయుడు

విశాలాంధ్ర-ఆమదాలవలస: అంగన్వాడీలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలుచేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్. అమ్మన్నాయుడు డిమాండ్ చేసారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచా లని, గ్రాట్యూటి అమలు చేయాలని, సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ డిసెంబ రు 12 నుండి చేపట్టిన నిరవధిక సమ్మె 10వ రోజు కొనసాగింది. గురువారం ఆమదాల వలస ఎం.ఆర్.ఒ ఆఫీసు వద్ద ఎపి అంగ న్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, 6 సంవత్సరాలలోపు పిల్లలకు అంగన్వాడీలు అనేక సేవలందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు కనీస వేతనాలు చెల్లించడంలేదని అన్నారు. తెలంగాణా కంటే కనీసం వెయ్యి రూపాయలు అదనంగా వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామీ నెరవేరలేదని అన్నారు. 2022లోనే సుప్రీంకోర్టు అంగన్వా డీలకి గ్రాట్యూటీ అమలుచెయ్యాలని తీర్పు నిచ్చినప్పటికీ మన రాష్ట్రంలో అంగన్వా డీలకి గ్రాట్యూటీ అమలుచెయ్యటంలేదని అన్నారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేసారు. మినీ సెంటర్లన్ని తక్షణమే మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలకు పెంచాలని, పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, గ్యాసును ప్రభుత్వమే సరఫరా చెయ్యాలని, పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, 2017 నుండి పెండింగ్‌లో ఉన్న టిఎ బిల్లులు, ఇతర బకాయిలు వెంటనే ఇవ్వాలని, లబ్ధిదారుల కు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని, ఎఫ్ఆర్ ఎస్ రద్దుచెయ్యాలని డిమాండ్ చేసారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరి ష్కరించే వరకు సమ్మె పోరాటం కొనసాగు తుందని, వైసిపి ప్రభుత్వం మొండి వైఖరి వీడకుంటే తగిన గుణపాఠం తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయుకులు పి.లతాదేవి, భూలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

సోంపేట : సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల డిమాండ్ల పరిష్కారం కోసం

చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం సోంపేట గాంధీ మండవం కూడలిలో మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మహిళల పక్షపాతిగా చెబుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అంగన్వాడీలకు న్యాయం చేయాలని కోరారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-సోంపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా సోంపేట పట్టణంలోగల జెడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థినిలకు గురువారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జెడ్పీ చైర్‌పర్సన్‌పిరియా విజయ, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, సోంపేట, కంచిలి జెడ్పీటీసీలు తడక యశోద, ఇప్పిలి లోలాక్షి, సర్పంచ్ నగిరి ప్రభావతి తదితరులు మాట్లాడుతూ విద్యార్థులను మరింత ఉన్నతంగా తీర్చిదిద్ది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు రాణించేలా ముఖ్యమంత్రి జగన్ చేపడుతున్న ఇటువంటి కార్యక్రమం ప్రశంసనీయమని అన్నారు. కార్యక్రమంలో వైకాపా నేతలు తడక జోగారావు, మల్లా వెంకటరమణ, శిలగాన భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

లాప్‌టాప్‌లు పంపిణీ

విశాలాంధ్ర-మందస : మండలం సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి, జగన్ మోహనరెడ్డి పుట్టినరోజు సందర్భంగా సర్పంచ్ నళిని శ్రీనివాసరావు టాబ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎస్ అప్పారావు, ఎన్.కరుణాకర్, ఎస్.నారాయణరావు, ఎస్. విజయ్‌కుమార్, ఆర్. చంటిబాబు, వై.తులసీదాస్ పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాలు

విశాలాంధ్ర-మందస : మందస మండలం అంబుగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సైన్స్ లేనిదే జీవితం లేదని , శాస్త్రీయ సమాజం నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి జరపాలని పిలుపునిచ్చారు. సైన్స్ యొక్క ప్రాముఖ్యత,ఆవశ్యకత గూర్చి అవగాహన కలిగించారు. అనంతరం ప్రతిభా పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచిన హరిపురం,లోహరి బంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ పోటీలలో ప్రైవేట్ పాఠశాలల విజేతగా హరిపురం గీతం హైస్కూల్ నిలిచింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ టి.సవరయ్య, ప్రధానోపాధ్యాయులు ఏ.సీతమ్మ, మండల కోఆర్డినేటర్ శిష్టు సోమనాథ్ , సైన్స్ ఉపాధ్యాయులు కోదండరావు పాల్గొన్నారు.

హామీలు అమలుచేయని మొండి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు దిగినా బెదరకుండా అంగన్‌వాడీల సమ్మెను కొనసాగిస్తామని సిఐటియు అంగన్వాడీ సంఘం నాయకురాలు దుంపల సుదర్శన స్పష్టం చేశారు. వేతన పెంపు, గ్రాట్యూటీ, బకాయి సెంటర్ల అద్దెలు, టీఏ, డీఏలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ తదితర డిమాండ్‌ల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదురుగా జరుగుతున్న సమ్మెదీక్షలు కార్యక్రమంలో అంగన్‌వాడీ సంఘం నేత దుంపల సుదర్శన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరుతున్నామని, తమ డిమాండ్లు న్యాయమైనవని, చాలాసార్లు విజ్ఞాపనలు ఇచ్చినా పరిష్కరించకపోవడంతో విసిగిపోయి సమ్మెలోకి దిగామని, ఇలాంటి పరిస్థితుల్లో సమస్యలపై చర్యలు జరిపి పరిష్కరించాల్సింది పోయి ప్రభుత్వం అధికారుల చేత బెదిరింపులకు పాల్పడడం సరికాదని అంగన్వాడీలు తెలిపారు. బలవంతంగా అంగన్‌వాడీ కేంద్రాలను తాళాలను పగల గొట్టాలని చూడడం దుర్మార్గమైన చర్యయని, ఇలాంటి మొండి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని అంగన్వాడీ కార్యకర్తలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజలు మెచ్చిన నాయకుడు జగన్

- వాడవాడల జగనన్నజన్మదిన వేడుకలు - మాజీ మంత్రి కృపారాణి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ప్రజలు మెచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డియని ఆయన జన్మదిన వేడుకలు ప్రతి గ్రామంలో పండగలా చేసుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు ఆధ్యక్షతన కోటబొమ్మాళి మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 51వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన అమె కేక్‌కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం మండల పరిషత్ అవరణలో మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, వైస్ ఎంపీపీ దుక్క రోజారామక్రిష్ణ, కళింగకర్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు తదితర నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అంతకు ముందు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేకును కట్‌చేసి కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పేడాడ వెంకటరావు, షేక్ రాజు, మెట్ట సింహాచలం, నేతింటి అప్పలస్వామి, కవిటి రామరాజు, ఎన్ఆర్ఈజీఎస్ క్లస్టర్ జేఈ జి. హరిప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీ తెలుగులో మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ షో

విశాలాంధ్ర-శ్రీకాకుళం : వారం వారం సరికొత్త సినిమాలను అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్ బస్టర్ సినిమాతో ప్రేక్షకులను అలరించేందకు సిద్ధమైందనీ ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు. కామెడీ అండ్ ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకులను మెప్పించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా టీవీ ప్రేక్షకుల ముందుకి రానుంది అన్నారు. టాలీవుడ్ స్వీటీ అనుష్క శెట్టి, టాలెంటెడ్ హీరోనవీన్ పొలిశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి డిసెంబర్ 24, ఆదివారం సాయంత్రం 6 గంటలకు, జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు.

మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి కథ లండన్‌కు చెందిన మాస్టర్ చెఫ్ అయిన అన్విత రవళి శెట్టి (అనుష్క శెట్టి పాత్ర) జీవితం చుట్టూ తిరుగుతుందనీ, పెళ్లి కాకుండానే తల్లి కావాలని నిశ్చయించుకుని, స్టాండప్ కమెడియన్ సిద్ధు పొలిశెట్టి (నవీన్ పోలిశెట్టి)ని తన బిడ్డకు తండ్రిగా ఎంచుకుంటుందనీ, అన్విత ఉద్దేశం తెలియని సిద్ధూ ఆమెతో ప్రేమలో పడతాడు. ఆమె ఉద్దేశాల గురించి తెలుసుకుని షాక్ అవుతాడు. సిద్ధూ అన్విత నిర్ణయానికి అంగీకరిస్తాడా? అన్విత ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణమేమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందేనని చెప్పారు.

అంగన్వాడీ సమ్మెకు ఏపీటిఎఫ్ మద్దతు

విశాలాంధ్ర-మందస : గత 10 రోజులుగా తమ న్యాయమైన హక్కులు కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులకు పాఠశాల పనివేళల అనంతరం మందస మండల ఏ పీ టీ యఫ్ ప్రతినిధులు ధర్నా ప్రదేశానికి వెళ్లి వారికి మద్దతు తెలిపారు. అంగన్వాడీ లకు కనీస వేతనం, సుప్రీంకోర్టు ఉత్తర్వులు అమలు మొదలైన డిమాండ్లు ని నెరవేర్చే విధంగా వారిని ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ పీ టి యఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వ భీమారావు మందస మండల ఉపాధ్యక్షుడు బమ్మిడి.బైరాగి, సీనియర్ నాయకులు ప్రభాకర్ పట్నాయక్,ఇతర మండల కార్యవర్గ సభ్యులు నల్ల.ఢిల్లీశ్వర రావు,యన్. అప్పలరాజు,యస్.కె. హమీద్, సూర్యారావు,రాంప్రసాద్, రాజేష్ పాల్గొన్నారు

ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-అరసవల్లి : మనసున్న మహామనిషి, మనందరి అభిమాననాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చిరకాలం వర్ధిల్లాలని జిల్లా వైసీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఆకాంక్షించారు. గురువారం ఉదయం నగరంలోని చంద్రమహల్ ఎదురుగా ఉన్న వైసీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో జిల్లా వైసీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ ముందుగా సీఎం వైఎస్ జగన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మానవత్వం ఉన్న నేతగా జగన్ ఇప్పటికే రాష్ట్ర ప్రజలందరి మన్ననలు అందుకుంటున్నారని అన్నారు. టీడీపీకి ఓటు వేసినా సరే పేదరికమే కొలమానంగా భావించి రాజకీయాలకతీతంగా సంక్షేమపథకాలు అమలు చేస్తునారన్నారు. పేదల పెన్నిధిగా, రాష్ట్రాభివృద్ధికి అంకితమైననేతగా సీఎం జగన్ 50 సంవత్సరాలు పూర్తిచేసుకుని 51వ ఏట అడుగుపెట్టారని, ఆయన సంపూర్ణ ఆయురారోగ్య ఐశ్వరాలతో చిరకాలం వర్ధిల్లాలన్నారు. ఈ రాష్ట్రానికి జగనే మళ్లీ సీఎం కావాలని ప్రతిఒక్కరూ కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమం లో యువనేత ధర్మాన రాం మనోహర్ నాయుడు, కళింగ కోమటి కార్పొరేషన్ అధ్యక్షుడు అంధ వరపు సూరిబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎంవి పద్మావతి, శిమ్మ రాజశేఖర్, ఎన్ని ధనుంజయ, చల్లా అలివేలు మంగ, గొండు కృష్ణమూర్తి, శ్రీనివాస్ పట్నాయక్, ఎంఏ బేగ్, మహమ్మద్ రఫీ, నల్లబారిక శ్రీను, పొన్నాడ రుషి, రౌతు శంకర్రావు, మహమ్మద్ సిరాజుద్దీన్, గంగు శారద, సుగుణ రెడ్డి, కామేశ్వరి, గాయత్రి, గుంట జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

సోంపేట : సోంపేట పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్

జన్మదిన వేడుకలు గురువారం పండగలా నిర్వహించారు. జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటీసీ తడక యశోద, కంచిలి ఎంపీపీ ఇప్పిలి లోలాక్షి, తదితరుల ఆధ్వర్యంలో ముందుగా ఆర్టీసీ బస్‌స్టేషన్ కూడలిలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జగన్ జన్మదినం సందర్భంగా కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తుంగాన వెంకటేష్ సమక్షంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. రోగుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

మెళియాపుట్టి: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో వైఎస్ఆర్పీపి పార్టీ నాయకులు గురువారం ఎవరికి వారు వేరు వేరుగా నిర్వహించారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే గిరిజన పంచాయితీలో గల ముకుందపురం గ్రామంలో నిర్వహించిన జగన్మోహన్ రెడ్డి జన్మదిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి కేకును కట్ చేసి వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే పార్టీకి చెందిన మరికొంతమంది నాయకులు కలిసి కొసమాల గ్రామంలోని సీఎం జన్మదిన వేడుక కార్యక్రమాల్ని నిర్వహించారు. రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ ముఖ్యమంత్రి పేరు మీద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వారితోపాటుగా ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.

పోలిపల్లి సభ విజయవంతంపై కోత హర్షం



విశాలాంధ్ర-పలాస : బోగాపురం నియోజకవర్గం పోలివల్లిలో జరిగిన యువగళం ముగింపు యాత్ర విజయవంతం కావడంపై జనసేన నాయకులు కోత పూర్ణచంద్రరావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనసేన మరియు తెలుగుదేశం అధినేతలు చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ పాల్గొన్న సభలో లక్షలాది మంది పాల్గొనడం రాబోయే ఎన్నికల్లో విజయానికి నిదర్శనమని అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఆ రాష్ట్ర ప్రజలు స్పష్టమైన మెజార్టీ ఇచ్చారని, అదే విధమైన తీర్పు ఇవ్వడానికి ఈ రాష్ట్రంలో ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పలాస నియోజకవర్గంనకు చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలను సభకు తరలించేందుకు అన్ని విధాలుగా సహకరించిన తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జీకు అభినందనలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి విజయానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

గ్రామాలు అభివృద్ధే వైసీపీ ధ్యేయం

విశాలాంధ్ర-పలాస : గ్రామాలు అభివృద్ధే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ, పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి అన్నారు. మండలంలోని కిష్టు పురం గ్రామంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ. 3.70 లక్షలు వ్యయంతో స్మశాన వాటిక నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచ్ లఖినాన మహాలక్ష్మి, ఎంపీటీసీ గొండు మోహన్ రావు, సర్పంచ్లు సంఘం అధ్యక్షుడు కొర్ల సంతోష్ కుమార్, మండల సచివాలయ కన్వీనర్ దువ్వాడ రవి కుమార్, ఉప సర్పంచ్ బూరెల శ్రీనివాసరావు, మహేష్,

ఎంపీపీ సమక్షంలో సీఎం జగన్ వేడుకలు

విశాలాంధ్ర-హిరమండలం: గురువారం మధ్యాహ్నం హిరమండలం 'ఎంపీపీ ప్రతినిధి, ప్రత్యేక సలహా దారులు తూలుగు తిరుపతిరావు మాస్టారు" సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు హిరమండలం 'మండల కేంద్రంలోని సుభలయ రామాలయం సమీపంలోని 'గ్రేస్ అనాథ శరణాలయం' నందు 'జగనన్న జన్మదిన వేడుకలు' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతినిధి తిరుపతిరావు మాస్టర్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని రాష్ట్ర ప్రజలకు మరెన్నో సంక్షేమ పథకాలందించాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా అనాథ శరణాలయ పిల్లలకు మిఠాయిలు, పెన్నులు పుస్తకాలు, పంపిణీచేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సుంకరి కోటేశ్వరరావు, సర్పంచ్ మండ దండాసి, ఏవివి గోపాలరావు, వైస్ ఎంపీపీ ఎస్ వైకుంఠరావు. వై.తవిటయ్య, నాగరాజు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితురాలికి 'మేమున్నాం' సాయం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలం గొనకపాడు గ్రామానికి చెందిన ప్రమాద బాధిత విద్యార్థిని తూపల్లి సత్యకు సోంపేటకు చెందిన మేమున్నాం స్వచ్ఛంద సేవాసంస్థ గురువారం పది వేల రూపాయల నగదు సహాయాన్ని అందజేశారు. సత్య కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు బెంచిపై నుంచి జారిపడి తీవ్రంగా గాయపడింది. పేద కుటుంబానికి అండగా నిలవాలన్న ఉద్దేశ్యంతో మేమున్నాం సంస్థ ఉపాధ్యక్షుడు తడక మాధవరావు, కోశాధికారి పసుపురెడ్డి రాము, ప్రధానకార్యదర్శి పత్తి చంద్రశేఖర్, క్రియాశీలక సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

బిజెపి కన్వీనరు రామానందస్వామి

విశాలాంధ్ర-పలాస: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని పలాస నియోజకవర్గ బిజెపి కన్వీనరు రామానందస్వామి, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పాలవలస వైకుంఠరావులు అన్నారు. గురువారం విలేకరులతో వారు మాట్లాడుతూ కాశీబుగ్గ మహాత్మగాంధీ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేపడతామని, దీనిని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. పెరిగిన విద్యుత్ చార్జీ వలన పేద ప్రజలపై పెనుభారం పడిందని, ఇష్టానుసారంగా విద్యుత్ చార్జీలు పెంచడంతో పేద బడుగ బలహీన వర్గాలకు చెందిన ప్రజలు కరెంట్ బిల్లులు చెల్లించలేక అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక తుంగలోకి తొక్కి అప్పుల ఊబిలో కూరుకుపోయిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వైసీపీ ప్రభుత్వ ఖాతాలో వేసుకొని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సమావేశంలో పట్టణ బిజెపి అధ్యక్షులు మోహనరాజు, ప్రధాన కార్యదర్శి హనుమంతు రామారావు, జి.అప్పారావు, కొల రాజారావు, బి.దామోదర్‌లు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో 104 వైద్యసేవలు

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట సమీపంలో గల సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో గురువారం 104 వైద్య సిబ్బంది వయో వృద్ధులకు వైద్యసేవలు అందించారు. ఫౌండేషన్ కోరిక మేరకు వెంటనే స్పందించి వృద్ధులకు రక్తపోటు, షుగర్, మొదలైన తనిఖీలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి ఫౌండేషన్ ప్రతినిధులు గుల్ల రమేష్,గుల్ల మోహనరావులు కృతజ్ఞతలు తెలిపారు.

ల్యాప్‌ట్యాప్‌ను అప్పగించిన జిఆర్‌పి పోలీసులు

విశాలాంధ్ర-కాశీబుగ్గ : రైలులో మర్చిపోయిన ల్యాప్‌ట్యాప్‌ను పలాస జిఆర్‌పి పోలీసులు స్వాధీనం చేసుకొని బాధిత ప్రయాణుకునికి గురువారం అప్పగించినట్లు జిఆర్‌పి హెచ్.సి కోదండరావు తెలిపారు. చెన్నై నగరానికి చెందిన విద్యార్థి దానియల్ ఒడిస్సా రాష్ట్రం గుణుపూర్ కళాశాలలో శిక్షణ పొందారు. శిక్షణ ముగించుకొని గుణుపూర్ నుంచి పూరి వెళ్లే రైలులో గురువారం ప్రయాణీస్తూ చెన్నై వెళ్లేందుకు పలాసలో దిగిపోయారు. ఈ సమయంలో 80వేల రూపాయలు విలువ చేసే ల్యాప్‌ట్యాప్‌ను రైలులో మర్చిపోయారు. ఈ విషయాన్ని పలాస జిఆర్‌పి పోలీసులకు పిర్యాదు చేయడంతో పోలీసులు వెంటనే స్పందించారు. జిఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ కోదండరావు బృందం రైలు బారువా చేరుకునే లోపు బోగిలో మర్చిపోయిన ల్యాప్‌ట్యాప్‌ను స్వాధీనం చేసుకొని బాధితునికి అప్పగించారు. ఈయనతో పాటు సిబ్బంది దేవేంద్రనాద్, కె.శ్రీనివాసరావులు ఉన్నారు. ల్యాప్‌ట్యాప్ అప్పగించినందుకు ప్రయాణీకుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

రక్తదానం చేసిన వైకాపా నాయకుడు భాస్కర్‌రెడ్డి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ్ె ఎస్ జగన్మోహాన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా సంతబొమ్మాళి మండలం నరసాపురం గ్రామానికి చెందిన, మండల సచివాలయాల కన్వీనర్ల సంఘాల అధ్యక్షుడు, సీనియర్ వైకాపా నాయకుడు, మోదీ భాస్కర్‌రెడ్డి గురువారం గురువారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేసిన రక్తదానంతో మరో ప్రాణాన్ని కాపాడవచ్చునని రక్త దానం చేస్తానని అన్నారు.

జగన్‌పై వీరాభిమానం చాటుకున్న శేఖర్

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి: వైఎస్ జగన్‌పై ఇచ్ఛాపురం నియోజకవర్గం కంచిలికి చెందిన సీనియర్ వైసీపీ నాయకుడు కొత్తకోట శేఖర్ వీరాభిమానాన్ని చాటుకున్నారు. మొక్కుబడిగా కాకుండా ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీ నాయకులను, కార్యకర్తలను ఆహ్వానించి జగన్ జన్మదినోత్స వాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. వేలాది మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టి సంతృప్తి పరిచారు. నియోజకవర్గ నాయకులు పిరియా సాయిరాజ్, ఎంఎల్‌సి నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, సీనియర్ వైకాపా నేత నర్తు నరేంద్రయాదవ్, మాజీ ఎంపీపీలు మంగి గణపతి, మంగి ధనలక్ష్మి, కంచిలి, సోంపేట ఎంపీపీలు పైల దేవదాసురెడ్డి, డాక్టర్ నిమ్మన దాసు, కవిటి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, కంచిలి ఎఎంసీ చైర్మన్ బదకల మోహనరావు, ఇచ్ఛాపురం ఎఎంసి చైర్మన్ బాబూరావు,సోంపేట జెడ్పీటీసీ ప్రతినిధి తడక జోగారావు, అన్ని మండలాల నుంచి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీకార్యకర్తలను ఆహ్వానించిన కొత్తకోట శేఖర్ జగన్ జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. భారీ సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథులు, వక్తలు మాట్లాడుతూ రాజకీయాల్లో ఎవరి సహాయం లేకుండా ఇతర పార్టీలతో పొత్తులు లేకుండా ప్రజలే తన కుటుంబంగా భావించి రాష్ట్రంలో సమగ్ర సంక్షేమానికి, అభివృద్ధికిపెద్దపీట వేస్తూ అందరి హృదయాల్లో జగన్ చిరస్థాయిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అటువంటి నేత రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని పిలుపునిచ్చారు. సభ అద్యంతం ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా జరిగింది. కంచిలి ఎంపీపీ దేవదాసురెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విచ్చేసిన అతిథులందరికీ కొత్తకోట శేఖర్ దంపతులు ఘనంగా సన్మానించారు.

కౌశల్ క్విజ్ పోటీల్లో బోరుభద్ర విద్యార్థులకు జిల్లా తృతీయ స్థానం

విశాలాంధ్ర–సంతబొమ్మాళి : ప్రతిష్టాత్మక కౌశల్ పోస్టల్ ప్రతిభాన్వేషణ క్విజ్ పోటీలలో, బోరుభద్ర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు జిల్లా స్థాయి తృతీయ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ తెలియ జేసారు. ఈ సందర్భంగా పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన చెక్క సంధ్య, పట్నాన శ్రీమృదుల, బైరి మనీష్ కుమార్ లను మరియు శిక్షణ ఇచ్చిన సైన్స్ ఉపాధ్యాయులు టి.లోకేశ్వర రావు, డి.ఉమాశంకర్, ఏ. వెంకట రెడ్డిలను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభి నందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ మాట్లాడుతూ, ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదని, ప్రణాళికాబద్ధంగా కష్టపడే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.లోకేశ్వర రావు, ఎ.వెంకటరెడ్డి, కె. త్రినాధరావు, బాడాన రాజు, డి.ఉమాదేవి, కె.రమణమ్మ, బి.రజని, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతిరావు, గోపాల రెడ్డి, విద్యా కమిటీ సభ్యులు పి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర–కవిటి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని బైరిపురం గ్రామంలో ఎఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఎమ్మెల్యే పంపిణీ

విశాలాంధ్ర–కొత్తూరు : కొత్తూరు ప్రభుత్వ హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి అందజేశారు. బైజ్యూస్ కంపెనీ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం మేరకు రాష్ట్రంలో ప్రభుత్వ హైస్కూల్‌లో చదువుకున్న విద్యార్థులకు సాంకేతిక విద్యను అందివ్వడానికి ట్యాబ్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే శాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో గజటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు గోవిందరావు స్థానిక సర్పంచ్ వడాల కృష్ణవేణి వైసీపీ నాయకులు, పియేసియేస్ ఛైర్మెన్ చింతడ సూర్యా నారాయణ, జి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో బోధన

విశాలాంధ్ర–ఇచ్ఛాపురం : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం మెరుగైన విద్యను చిన్నారులకు అందివ్వడానికి అన్ని ప్రయత్నాలు చేస్తుందని మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. గురువారం పురుషోత్తపురం మున్సిపల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.లత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు బై జూస్ ట్యాబ్‌లను ఎం.ఈ.ఓ కె. అప్పారావు 1,2,9,14 వార్డుల కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, చాట్ల పుష్ప, బచ్చు జగన్, నీలాపు లక్ష్మిలతో కలిసి అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు సాంకేతిక పరిజ్ఞానం జోడించి విద్యా బోధన ద్వారా భవిష్యత్‌లో విద్యార్థులు లక్ష్యాలు సునాయా సంగా చేరుకోగలరని అన్నారు. విద్యాశాఖలో విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకు రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, చాట్ల తిరుపతి, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమరోత్సాహంలో తెలుగు దండు

విశాలాంధ్ర–ఇచ్ఛాపురం : తెలుగుదేశం పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా విజయనగరం జిల్లాలో ఏర్పాటైన సభకు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున తరలివెళ్ళిన కార్యకర్తలు స్వస్థలాలకు చేరుకుని సంతోషాన్ని వ్యక్తం చేసారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ నాయకత్వాన్ని బలపరుస్తూ తెలుగుదండు సమరోత్సాహంతో భారీ వాహనశ్రేణితో కదిలిందని, రాబోయే రోజుల్లో మరింత మంది తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపి పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయని, రాష్ట్రంలో వై.సి.పి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ నియంతృత్వ వైఖరిని ప్రజలు గమనించి ఇప్పటికే ఒక అంచనాకు వచ్చేసారని, వై నాట్ 175 అనే వై.సి.పికి నో మోర్ వై.సి.పి అనేలా ప్రజలు సమీప భవిష్యత్‌లో తీర్పు ఇవ్వనున్నారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాలిన ఢిల్లీ, పట్టణ కార్యదర్శి నందిక జానకిరావు, కార్యనిర్వాహక కార్యదర్శి బత్తిన క్రిష్ణయ్య, మైనార్టీ విభాగం ప్రతినిధి ఎస్ద్ జిలాని, ప్రొఫెషనల్ వింగ్ జిల్లా అధ్యక్షుడు పూనా సంతోష్, కౌన్సిలర్లు కాళ్ళ దిలీప్, గేదెల శేఖర్, పత్రి తవిటయ్య, ఆశి లీలారాణి, ఏ.ఎం.సి. మాజీ అధ్యక్షుడు సాడి సహదేవ్ తదితరులు అన్నారు.

సభ విజయవంతంతో ఓటమి భయంలో వైకాపా

మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు హరివరప్రసాద్

విశాలాంధ్ర–కోటబొమ్మాళి : పాదయాత్ర ముగింపు సభ విజయం కావాడం, ఆ సభలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు ఒకే వేదికపై చూసి వైకాపా నాయకులకు ఓటమి భయం పట్టుకుందని మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ అన్నారు. ఆయన గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామక్రిష్ణలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరంలో జరిగినది ముగింపు సభకాదని, నూతన నవశకం ప్రారంభాన్ని చూస్తుందన్నారు. టిడిపి, జనసేన పార్టీలు పొత్తు చారిత్రాత్మకమని, ఇది ఏపీకి చాలా అవసరమని, ఈరెండు పార్టీలు వ్యక్తిగత ప్రయోజనాలకోసం ఏర్పాటు చేసుకున్నది కాదని ఆంధ్రుల భవిష్యత్తు కోసంమని తెలిపారు. యువగళం–నవశకం భహిరంగ సభకు వచిచ విజయవంతం చేసిన టెక్కలి నియోజకవర్గ టిడిపి ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ధన్యవాధాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోరాడ గోవిందరావు, ఎస్.రాంకుమార్, పట్ట సింహాచలం, గొండు లక్ష్మణరావు, శిమ్మ నారాయణరావు, దేవాది సింహాద్రమ్మ, కర్రి అప్పారావు, హనుమంతు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి పోటీలలో నలంద ప్రథమ స్థానం

విశాలాంధ్ర–కోటబొమ్మాళి : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రదానోపాధ్యాయుడు డబ్బీరు గోవిందరావు ఆధ్వర్యంలో గురువారం మండలంలో గల 11 పాఠశాలల విద్యార్థులతో జరిగిన చెకుముకి పోటీలలో స్థానిక నలందా స్కూల్‌కు ప్రథమ స్థానం, లఖందిడ్డి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు ద్వితీయ స్థానం సాధించారు. జీవివి జిల్లా కార్యదర్శి సామ సంజీవరావు, ఏఎస్ ఉపాధ్యాయులు కెఆర్‌కె రెడ్డిల నాయకత్వంలో ఈ పరీక్షలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, సైన్సు (జనవిజ్ఞాన వేదిక) పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులు జనవరి 7వ తేదీన శ్రీకాకుళంలో జిల్లా పరిషత్ బాలికలపాఠశాలలో పాల్గొనాల్సి ఉందని సంజీవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు కె. శ్రీనివాసరావు, ఎస్. గోవిందరావు, ఆరుణకుమారి, ఆనందరావు, సంధ్యారాణి, కరజాన బాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

మండల క్విజ్ పోటీలలో విజేత కురుదు పాఠశాల : స్థానిక బ్లూమింగ్ (బడ్స్) పాఠశాలలో గురువారం నిర్వహించిన మండల స్థాయి క్విజ్‌పోటీలలో మండలంలో గల 11 పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా ప్రథమ స్థానం కురుదు జిల్లా పరిషత్ పాఠశాల, ద్వితీయ స్థానం సీఎస్ఆర్ పాఠశాల సాధించారని పాఠశాల కరస్పాండెట్ నెయ్యిల చంద్రరావు తెలిపారు. వీరికి బహుమతులు అందజేయటం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ డబ్బీరు దుర్గాప్రసాద్ తెలిపారు.

పాఠశాలల్లో గణిత పోటీల నిర్వహణ

విశాలాంధ్ర–కవిటి : మండలంలోని ముత్యాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత, ముగ్గుల పోటీలు,గణిత శాస్త్రవేత్తల జీవిత చరిత్రలపై వ్యాసరచన పోటీ,వక్తృత్వం పోటీ, గణిత క్విజ్ నిర్వహించారు.ఈ సందర్భంగా రామానుజన్ సంఖ్య 1729 విద్యార్థులు ఆకృతిలో కూర్చొని రామానుజన్ సంఖ్యను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శాంతి, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, కృష్ణ, మొర్రి గోపి, రామకృష్ణ, అప్పల రాజు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణి స్కూల్లో... కవిటి మండల కేంద్రంలో గల కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులకు గణిత ఉపాధ్యాయురాలు గీత ఆధ్వర్యంలో శుక్రవారం గణిత దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు గణితంపై టాలెంట్ టెస్ట్ క్విజ్, ప్రైమరీ విద్యార్థులకు ఎక్కాలు పోటీ గురువారం నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ బిందు మాధవి తెలిపారు.రెండు గ్రూపుల్లో ట్రైనీ విద్యార్థులు,యూపీ విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం గణిత దినోత్సవ సందర్భంగా పాఠశాలలో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శ్రావణి, నాగమణి, జ్యోతి, భానుమతితోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కవిటి : మండలంలోని రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ పరీక్ష నిర్వహించారు.ఈ పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తులసి బాయ్ ప్రారంభించారు.ఈ పరీక్షల్లో కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి గెలుచుకొని జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాలపేట విద్యార్థులు గెలుచుకున్నారు. తృతీయ తృతీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజపురం విద్యార్థులు గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం నేటి సామాజిక జీవన విధానానికి ఏ విధంగా ఉపయోగపడుతుందో విద్యార్థులకు వివరించారు. గెలుపొందిన విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఫోరం కవిటి సభ్యులు ఆర్ రవి కుమార్, కే రామారావు, పి.వేణుగోపాల్, రాధిక, కన్వీనర్ ఎల్.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌ల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

– ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

విశాలాంధ్ర–కోటబొమ్మాళి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల్లో కూడా శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం పెంపొందించాలని ఉద్దేశంతో ట్యాబ్‌లు అందిస్తున్నారని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మండలవిద్యాశాఖాధికారులు ఎస్. అప్పలరాజు, ఎల్.వి. ప్రతాప్‌ల ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 106 మంది 8వతరగతి విద్యార్థినివిద్యార్థులకు గురువారం ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద పిల్లలందరూ ఇంగ్లిష్ మీడియంలో చదువుకోవాలన్నదే ముఖ్యమంత్రి జగన్ ఆశయమన్నారు. దానికి అనుగుణంగా విద్యారంగంలో వినూత్న మార్పులు తెస్తున్నారన్నారు. దేశచరిత్రలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఘనత ఆయన దేనన్నారు. విద్యార్థులు కూడా బాగా చదువుకుని రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. ఫణీంద్రకుమార్, స్థానిక సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పేడాడ వెంకటరావు, పాఠశాల డబ్బీరు గోవిందరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ విద్యకు బాటలు వేస్తున్న ప్రభుత్వం

మందస ఎంపిపి డొక్కరి.దానయ్య

విశాలాంధ్ర–మందస: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కార్పొరేట్‌కు ధీటుగా ఒకవైపు నాణ్యమైన విద్యను అందిస్తూ, మరోవైపు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ విద్యకు బాటలు వేస్తున్నారని మందస ఎంపిపి డొక్కరి దానయ్య కొనియాడారు. గురువారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మందస మండలం హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 8వ తరగతి విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి ఎం.లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఉచితంగా ట్యాబ్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఒకవైపు తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు వింటూనే, మరోవైపు డిజిటల్ విద్య అభ్యసించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. డిజిటల్ విద్య, అమ్మ ఒడి, నాడు– నేడు పథకాల ద్వారా ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని అన్నారు.అనంతరం రెండవ విడతలో భాగంగా సుమారు 97 ట్యాబ్ లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. ఉమారాజు, స్థానిక సర్పంచ్ జె. పురుషోత్తం , ఎంపీటీసీ ఎ.అప్పన్న, పి ఎం సి చైర్మన్ మరియు వైస్ చైర్మన్ లు కలా.గోవిందరావు, మురళి మరియు అభివృద్ధి కమిటీ సభ్యులు ఎం.ఖగేశ్వరరావు, ఎం. శ్రీరాములు, బల్ల.లీలా కుమారి మరియు ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర–పలాస: జనహృదయ నేత అభివృద్ధి ప్రధాత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలను నూడికొండ సచివాలయం, ప్రభుత్వ పాఠశాల వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ శిష్టు గోపి బృందావతి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వైఎస్ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడగల బల్లయ్య, కౌన్సిలర్ ప్రతినిధి అంబటి ఆనంద్, కోఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్‌లు ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సింహాచలం, బాలయ్య, దయాకర్, సుధాకర్, శ్రీను, లోకేష్, శ్రీరాములు, క్రిష్ణమురళీ, సాయిరాం, ఈశ్వరరావు, కె.సుధాకర్, డి.రాజు, కె.గణేష్, బి.భాస్కరరావు, బి.రామారావులతో పాటు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాశీబుగ్గ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి

జన్మదినం సందర్భంగా గురువారం బ్రాహ్మణతర్లా సచివాలయంలో పిఏసిఎస్ అధ్యక్షులు పైల చిట్టి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : మండలంలో కల హనుమంతు

నాయుడుపేట వైయస్సార్ పార్టీ కాంగ్రెస్ కార్యాలయంలో సంతబొమ్మాళి మండలం జడ్పిటిసి పాల వసంత రెడ్డి ఆధ్వర్యంలో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు గురువారము ఘనంగా నిర్వహించారు. మాజీకేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి కేక్ కట్ చేశారు. అలాగే జగన్నాధపురం పంచాయతీలో స్థానిక సర్పంచ్ జోగి రాములమ్మ ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి పంచి పెట్టారు. హనుమంతునిడిపేటలో నిర్వహించిన కార్యక్రమంలో వృద్దులకు దుప్పట్లు, పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ ప్రతినిధులు పొందల రామకృష్ణ , ఎంపీపీ నక్క భీమరావు, మండల పార్టీ అధ్యక్షులు జీరు బాబురావు, మండల నాయకులు పీరుపల్లి రాజా, స్థానిక సర్పంచ్ పాల మహేష్ రెడ్డి, మేఘవరం, లక్కివలస ఎంపీటీసీ లు, సురాడ రాజారావు, చింతల రాజులు, మేఘవరం, బోరుభద్ర పంచాయితీ ల సర్పంచ్ లు పరిపటి సునీత శ్రీనివాస్ రెడ్డి, బుసకల లక్ష్మీకాంతం లక్ష్మయ్య, యువ నాయకులు ముద్దాపు ఆనంద్, రెడ్డి మాస్టారు, వైకాపా నాయకులు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు వృద్దులు పాల్గున్నారు.

టెక్కలి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా టెక్కలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దువ్వాడ వాణి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు భారీ ఎత్తున ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలదండ వేసి కేక్ కటింగ్ చేశారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఉచిత రక్తదాన శిబిరం అనంతరం మధ్యాహ్నం అన్నదాన చేపట్టారు.ఈ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినటువంటి ప్రతి పేదవాడికి అండగా ఉంటూ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ మునిపెన్నడు ఏ ముఖ్యమంత్రి తీసుకోలేని సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక సిద్ధవహిస్తూ ప్రతి పేదవాడికి మేలు జరిగేలా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ముందుకు పోతుందని మళ్లీ జగన్ ని ముఖ్యమంత్రి చేయవలసిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు.టెక్కలి నియోజకవర్గం ఎంపిపి సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులు, వైస్ ఎంపిపి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్, మండల కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్ల కోఆర్డినేటర్లు, సచివాలయ కన్వీనర్లు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, టెక్కలి సోషల్ మీడియా కన్వీనర్లు, కో–కన్వీనర్లు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కవిటి: మండల కేంద్రమైన కవిటి లో మండల

వైసిపి నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మూడు రోడ్ల కూడలి లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం చింతామణి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేక్ ను నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్,ఎం ఎల్ సి నర్తు రామారావు మండల వైసిపి నాయకులు కట్ చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాల్ (లల్లు), ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్,కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు,ఇచ్ఛాపురం పిఏసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్ర యాదవ్,మండల కో ఆప్షన్ సభ్యులుపాండవ చంద్రశేఖర్, పిఏసిఎస్ చైర్మన్ దేవరాజ్ సాహు,ఏఎంసి చైర్మన్ ఎన్ బాబురావు,ఏఎంసి వైస్‌చైర్మన్ ఎలమంచి నీలయ్య,ఆర్.బి.కె దువ్వు కృష్ణారెడ్డి,లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులకల శ్రీరాములు, వైయస్ రామణ, పిఏసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్,ఎంపీటీసీ ప్రతినిధి దుద్ది ధర్మారావు,బి.నాగభూషణ్,పి కృష్ణారావు, భుషరాజు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొత్త పుట్టుగ గ్రామంలో... కొత్త పుట్టుగ గ్రామంలో ఎం ఎల్ సి నర్తు రామారావు నివాసం వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ ఏర్పాటు చేసి నర్తు రామారావు తో పాటు ఆయన సతీమణి, మాజీ ఎంపీపీ నార్తు చామంతి తో కలిసి కేక్ ను కట్ చేసి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్,వైసిపి నాయకులు నర్తు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకను మెళియపుట్టి మండల కేంద్రంలో గురువారం నాడు ఆ పార్టీకి చెందిన ముల్లేటి శ్రీనివాసరావుఆచారి ఆధ్వర్యంలో రామాలయ ఆవరణలో ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తులసి వరప్రసాద్ ఆ పార్టీ నాయకుల, కార్యకర్తల, డాక్టర్లు, పేషెంట్ల మధ్యన కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పేషెంట్లకు తులసి వరప్రసాద్ మందులు పంపిణీ సైతం చేశారు. ఈ కార్యక్రమలలో ముల్లేటి శ్రీనివాసరావుఆచారి, పాడి కృష్ణారావు, గండేటి చిన్నారావు, పాడి వెంకటేష్, బండార వెంకటేష్, కురుమోజు జానకిరామ్, బసవ రమణమూర్తి, కోయిలపు సంజీవరావు, చల్ల ధర్మారావు, ఆగతముడి నాగేశ్వరరావు, వడమ శ్రీనివాసరావు, శేపాన విక్రమ్ తదితరులున్నారు.

ఆమదాలవలస: జనం మెచ్చిన నాయకుడు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సువ్వారి సువర్ణ అన్నారు. గురువారం ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఫ్లైఓవర్ దిగువన ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ముందుగా పార్టీ కార్యాలయం దగ్గర నుండి వైసీపీ నాయ కులు కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేకు ను కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ సూర్య నారాయణ స్వామివారి ఆశీస్సులు నిండు నూరేళ్ల ఉండాలని మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ రావాలని మనసారా కోరారు. పేద ప్రజలకు అవసర మైన విద్య వైద్యం సేద్యం కోసం కృషి చేసిన జనం మెచ్చిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. ఇతర రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీసుకొని మన రాష్ట్ర పథకాలను పరిశీలిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువ్వారి దివ్య, వైసిపి నాయకులు సువ్వారి సత్యనారాయణ, పేడాడ వైకుంఠరావు, సువ్వారి అనిల్, కోరుకొండ సాయికుమార్, పెయ్యల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస నియోజకవర్గం సీనియర్ వైసిపి

నాయకులు కోట గోవిందరావు మాట్లాడుతూ బ్రతకడం కోసం రాజీ పడడం కంటే మనకు నచ్చే విధం గా బ్రతకడం కోసం యుద్ధం చేయడం ఉత్త మం ఆ ప్రజా యుద్ధంతో యుద్ధాన్ని ప్రారం భించి భారతదేశంలో పేరెన్నికగన్న వ్యవస్థ లకు కొన్ని దశాబ్దాలు ఉన్న పార్టీ చరిత్రను కాలగర్భంలో కలిసి పోయే విధంగా చరిత్ర సృష్టికర్త మన జగన్మోహన్ రెడ్డి అని అన్నా రు. అలాగే రాజకీయ పార్టీ స్థాపించిన తొలి నాళ్లలోనే బ్రతకడానికి రాజకీయాల లోకి రావొద్దు .బ్రతుకులు మార్చడానికి రాజకీ యాల లోకి రండి ఎందుకంటే రాజకీయం ఉద్యోగం కాదు ఒక సామాజిక బాధ్యత అని చాటిచెప్పి రాజకీయాలకు కొత్త ఒరవడి సృష్టించి"పాలకులు ప్రజా సేవకులే" అన్న నూతన భావాన్ని కలిగించిన రాజకీయ సృష్టి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అన్ని మతాలు,కులాలు కలిసి చేసుకునే ఓకే ఒక్కు పండగ జగనన్న పుట్టి నరోజు పండుగ అని కొనియాడారు. ముందుగా తన క్యాంపు కార్యాలయం నుంచి ర్యాలీగా వైయస్సార్ విగ్రహం వద్దకు చేరు కొని పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కేకును జగనన్న పుట్టినరోజు సందర్భంగా కట్ చేసి కార్యకర్తలతో ఆనందా న్ని పంచుకున్నారు. అలాగె సచివాలయం వ్యవస్థను ఏర్పటుచేసి బడుగు, బలహీన, దళిత పిదిత వర్గాలకు జీవన ప్రమాణాలు మెరుగు పరిచినది మన జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. నియోజకవర్గ నాలుగు మండలాల నుంచి కార్యకర్తలు అభిమానులు కోట బ్రదర్స్ వెనుక నిలిచారు.

సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీల మానవహారం

విశాలాంధ్ర–మందస : సమస్యల పరిష్కారం కోరుతూ గత పది రోజులుగా అంగన్వాడీలు నిరవధికంగా చేస్తున్న పోరాటంలో భాగంగా గురువారం మందస బస్టాండ్ లో మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగనవాడి జిల్లా కోశాధికారి ఎస్.హైమావతి మాట్లాడుతూ అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న వేతనము కన్నా అదనముగా వేతనం ఇవ్వాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, రిటర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, వేతనంలో నగం పెన్షన్ ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్చాలని, మినీ వర్కులకు ప్రమోషన్ లను ఇవ్వాలని ,ఎఫ్ ఆర్ ఎస్ యాప్ రద్దు చేయాలని , అన్ని యాప్లను కలిపి ఒకే యాప్‌గా మార్చాలని కోరారు.లబ్ధిదారులను నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని, ఫ్రీ స్కూల్ బలోపేతం చేయాలని, సర్వీస్ లో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల ముందు హామీ ఇచ్చిన వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను తుంగలో తొక్కారని ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి దేవేంద్ర, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మందస మండల కార్యదర్శి ఎం ధర్మారావు, ఝాన్సీ, ఉమా, హేమావతి, కామేశ్వరి, హేమలత పాల్గొన్నారు.

ఘనంగా సి.ఎం. జన్మదినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర–ఇచ్ఛాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను వై.సి.పి నాయకులు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలో లొద్దపుట్టి గ్రామ పరిధిలో నిర్మించిన మరో ప్రజా ప్రస్థానం విజయస్థూపం వద్ద వై.ఎస్.ఆర్ చిత్ర పటం వద్ద పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎమ్పీపి బోర పుష్ప, మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా ఏ.ఎం.సి అధ్యక్షులు బాబూరావు తదితరులు నివాళులు అర్పించి, సి.ఎం. పుట్టిన రోజు కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు, చీరలు పంపిణీ చేసారు. అనంతరం శ్రీ స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకుని, ప్రభుత్వాసుపత్రిలో మెగా రక్తదాన శిబిరాన్ని పర్యవేక్షించి ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ దుక్క లోకేశ్వర రావు, జెడ్పీటీసి ఉప్పాడ నారాయణమ్మ, పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్ర మున్సిపల్ వైస్ ఛైయిర్‌పర్సన్ లాభాల స్వర్ణమని, సల్ల సుగుణ, సల్లా దేవరాజ్, వైస్ ఎమ్పీపిలు దువ్వు వివేకానంద, దున్న గురుమూర్తి, కారంగి మోహన్ రావు, చాట్ల తులసి దాస్, బలివాడ ప్రకాష్ పట్నాయక్, దక్కత నూకయ్య, నర్తు ప్రేమ్‌లతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈదుపురంలో సర్పంచ్ నర్తు ప్రసాద్ ఆధ్వర్యంలో సచివాలయంలో ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసిన కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.